MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం


# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | బుధవారం 26 మార్చి 2025 | పేజీలు : 4 | వెల : 3/-




## థియారిటికల్‌గా కాకుండా

# కలెక్టర్లు క్రియేటివ్‌గా ఆలోచించాలి

### శ్రీ సత్య సాయి శత జయంతి ఉత్సవాలను పటిష్టంగా నిర్వహించాలి

### కమ్యూనిస్టులు 30 ఏళ్ల కిందట నన్ను తిట్టారు.. నా ఆలోచనలపై ఇప్పుడు పొగుడుతున్నారు

### కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు సూచన


**(అంకుశం, అమరావతి, మార్చి 26):**

కలెక్టర్లు థియారిటికల్‌గా కాకుండా క్రియేటివ్ గా మాత్రమే ఆలోచించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. రాష్ట్ర సచివాలయంలో జరుగుచున్న కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలలోని అధికారులతో సంబంధం లేకుండా కొత్త జిల్లాలో జిల్లా అధికార్లకు పూర్తిస్థాయిలో పవర్స్ డెలిగేట్ చేయండి. కొత్త జిల్లాలలో ఎటువంటి స్టాఫ్ సమస్య లేకుండా స్టాఫ్ రెగ్యులేషన్ కార్యక్రమాలు చేపట్టాలి. పని ఒత్తిడికి తగ్గట్టుగా అధికారులు, సిబ్బందిని కేటాయించాలి. జిల్లా కలెక్టర్ల స్థాయిలో పరిష్కరించ దగిన సమస్యల మినహా పాలసీ విధానాలకు సంబంధించిన సమస్యలను మాత్రమే ప్రభుత్వం దష్టికి తేవాలి. రాష్ట్ర మానవనుల అభివద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపినట్లుగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో వర్చుల్ టీచింగ్ విధానం పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని, ప్రస్తుతం 80% పాఠ శాలల్లో మాత్రమే అమరవుతున్నదని, మిగిలిన 20% పాఠశాలలో కూడా ఈ విధానాన్ని అమలులోకి తేవాలి. జోన్%-%5 లోని శ్రీ సత్య సాయి, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో హార్టికల్చర్, లైవ్ స్టాక్ అభివద్ధికి విస్తత అవకాశాలు ఉన్నాయి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ తలసరి ఆదాయాన్ని పెంచాలి. ఈ ఏడాది నవంబర్ మాసంలో జరుగునున్న శ్రీ సత్య సాయి శత జయంతి ఉత్సవాలను పటిష్టంగా నిర్వహించే విధంగా చర్య చేపట్టాలి. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో టూరిజంపై చేసిన వ్యాఖ్యలను తెలంగాణ సభలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. ఇప్పుడు సమాజంలో - మిగతా2లో

# హ్యాపీ బర్త్ డే అచ్చెన్న



### మంత్రి అచ్చెన్నాయుడికి విషెష్ చెప్పిన సీఎం చంద్రబాబు



**(అంకుశం, అమరావతి, మార్చి 26):**

వ్యవసాయ శాఖమంత్రి అచ్చెన్నాయుడుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కేక్ కట్ చేసి అచ్చెన్నాయుడుకు తినిపించి అనంతరం సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, ఎస్.సవిత, కందుల దుర్గేష్, జనార్ధన్‌రెడ్డి, లోకేశ్, పార్థసారథి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు అచ్చెన్నాయుడికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# డీఆర్‌డీఓ ఛైర్మన్ డాక్టర్ సమీర్ విక్రాంత్‌తో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) భేటీ

**అంకుశం ప్రతినిధిన్యూఢిల్లీ: మార్చి 26**

విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) బుధవారం ఢిల్లీలోని డీఆర్‌డీఓ భవన్‌లో భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) ఛైర్మన్ డాక్టర్ సమీర్ విక్రాంత్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్, డీఆర్‌డీఓ ఛైర్మన్‌కు తిరుపతి ప్రసాదం అందజేశారు. వీరిద్దరూ రక్షణ రంగానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు ఎపి నూతన రాజధాని అమరావతి లో భాగమైన విజయవాడ పరిసర ప్రాంతాలు పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి రక్షణ ఉత్పత్తి పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ఎంపీ శివనాథ్ (చిన్ని) కోరగా, డీఆర్‌డీఓ ఛైర్మన్ డాక్టర్ సమీర్ విక్రాంత్ ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలిస్తామని తెలిపారు.



## హామీ నెరవేరింది...

# సంతోషంగా ఉంది

- పిఠాపురం ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు, అనుమతులు మంజూరు
- బ్రిడ్జ్ నిర్మాణానికి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చానన్న పవన్
- నిర్మాణం పూర్తయితే ప్రజల కష్టాలు తీరుతాయని వ్యాఖ్య



**పిఠాపురం**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురం ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి రూ. 59.70 కోట్లు మంజూరయ్యాయి. నిర్మాణానికి పాలనాపరమైన అనుమతులు లభించాయి. ఈ నేపథ్యంలో పవన్ స్పందిస్తూ... తనకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఎన్నికల సమయంలో తాను ఈ రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి - మిగతా3లో



## లోక్ సభలో నాకు మైకు ఇవ్వడం లేదు

- నేను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నా
- నేను మాట్లాడితే ఆయన పారిపోతున్నారు
- 'సభలో స్పీకర్ ఓం బిర్లా తాను మాట్లాడేందుకు అనుమతించడం లేదు'
- కార్యకలాపాలను నిర్వహించడానికి ఇది సరైన మార్గం కాదు
- ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ నా గురించి అసత్యాలు మాట్లాడుతున్నారు.

## ఉచిత గ్యాస్ సిలిండర్

# మార్చి 31 వరకే అవకాశం

- ఆహార పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్
- ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్న హామీ మేరకు కూటమి ప్రభుత్వం సరఫరా
- ఇప్పటి వరకు 98 లక్షల మంది తొలి ఉచిత గ్యాస్ సిలిండర్స్ వినియోగించుకున్నారు



**అమరావతి**

దీపం-2 పథకం లో భాగంగా తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ మార్చి 31 వరకే అవకాశం ఉందని ఇప్పటి వరకు పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలని ఆహార పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్న హామీ మేరకు కూటమి ప్రభుత్వం సరఫరా చేస్తోంద న్నారు. ఇప్పటి వరకు 98 లక్షల మంది తొలి ఉచిత గ్యాస్ సిలిండర్స్ వినియోగించుకున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఏపీలో సూపర్ సిక్స్ హామీని కూటమి సర్కార్ - మిగతా3లో

# జిల్లాలో 15 శాతానికి పైగా వృద్ధి సాధించడానికి కార్యాచరణ ప్రణాళిక తయారు చేశాం

- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

- : రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన "3వ జిల్లా కలెక్టర్ల సమావేశం"లో పాల్గొని జిల్లా అభివృద్ధి ప్రణాళికలను వివరించిన జిల్లా కలెక్టర్.

**అంకుశం ప్రతినిధి అనంతపురం, మార్చి 26 :** అనంతపురం జిల్లా జిల్లాలో 15 శాతానికి పైగా వృద్ధిరేటు సాధించడానికి ప్రత్యేక ప్రణాళికలు తయారు చేశామని అందుకోసం పనిచేస్తున్నామని అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ వివరించారు

- అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో రెండవ రోజు బుధవారం 3వ జిల్లా కలెక్టర్ల సమావేశం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పాల్గొన్నారు.

- ఈ సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మాట్లాడుతూ జిల్లా కార్యాచరణ ప్రణాళికల గురించి రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లాలో వ్యవసాయం మరియు అనుబంధ రంగాలలో, పరిశ్రమలు, సేవారంగంలో 15 శాతానికి పైగా వృద్ధి సాధించడానికి కార్యాచరణ ప్రణాళిక తయారు చేశామని తెలిపారు.

- జిల్లాలో వ్యవసాయ రంగం కింద నేల ఆధారిత ఎరువులు మరియు సూక్ష్మ పోషణపై దృష్టి పెట్టామని, జెడ్.బి.ఎన్.ఎఫ్ కింద 35 వేల హెక్టార్లకు సేంద్రియ వ్యవసాయాన్ని విస్తరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. ఉద్యాన శాఖ కింద ఉద్యాన పంటల విస్తరణ, మైక్రో ఇరిగేషన్, ఉత్పత్తి పరిపూర్ణత పోస్ట్ హార్వెస్టర్ మేనేజ్మెంట్ కింద లక్ష్యాలను చేరుకునేందుకు ప్రణాళికలను రూపొందించామన్నారు. పశువుల కోసం పలు కార్యక్రమాల అమలు, అటవీ శాఖ కింద క్షీణించిన అటవీ భూములలో అడవుల పెంపకం, నర్సరీ, పర్యావరణ పునరుద్ధరణ చేపట్టనున్నామని, ఫిషింగ్ కింద లక్ష్యాలను సరైన విధంగా చేపట్టడం, మైనింగ్ కింద ఖనిజ ఆదాయాన్ని రూ. 70 కోట్లకు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని, పరిశ్రమల శాఖ పరిధిలో తయారీ రంగం కింద రెండు పెద్ద యూనిట్లు మరియు పలు ఎంఎస్ఎంఈ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పీఎం సూర్య ఘర్ మరియు పీఎం కుసుమ్ కింద కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేస్తామని, హెచ్ఎన్ఎస్ఎస్ విస్తరణ, ఎన్.హెచ్ 544డి పనులను గడువులోపు చేపడతామని తెలిపారు. పర్యాటకం కింద మూడు క్లస్టర్ లను, మూడు సర్క్యూట్లను ఏర్పాటు చేస్తున్నామని, గుత్తి కోటకు వెళ్లేందుకు సూచిక బోర్డులు ఏర్పాటు, అక్కడ సాహస క్రీడలు, తదితరాలను



చేపడుతున్నామన్నారు. రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ నెల రోజుల్లోపు పూర్తి చేస్తామన్నారు. బ్యాంకింగ్ రంగంలో 23 వేల కోట్లకు రుణ సౌకర్యం కల్పించే ప్రణాళికను చేపట్టామన్నారు. జిల్లాను అన్ని రంగాల అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.


# తలసరి ఆదాయం పెంచే దిశగా చర్యలు

- జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడుతున్నాం

- శ్రీ సత్య సాయి జిల్లా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, మార్చి 26:** జిల్లాలలో 15% ప్లస్ గ్రోత్ రేట్ సాధించే విధంగా జిల్లా ప్రగతి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టరు టీఎస్ చేతన్ తెలిపారు. బుధవారం విజయవాడ సచివాలయం నందు జిల్లా కలెక్టర్ల సదస్సు-2వ రోజు సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పాల్గొన్నారు జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన తన జిల్లా ప్రగతిపైన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పకృతి వ్యవసాయం కింద 5,000 హెక్టర్ల కింద రైతుల పంటలు పండించడానికి ఆమోదం తెలిపి ఉన్నారని పేర్కొన్నారు. 10 వేల హెక్టార్లలో తృణధాన్యాలు మరియు రాగి పంటలు పండించడానికి చర్యలు చేపడుతున్నాము, అదనపు విస్తీర్ణం ద్వారా రైతులకు మునగ, మరియు గిర్ల సిడియో పై ప్రాధాన్యత ఇస్తూ ఏ గ్రేడ్ మోడల్ గా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు చేపడుతున్నామని 13.57 శాతం వృద్ధిరేటుగా అమలు చేయుచున్నామని తెలిపారు. జిల్లాలో ఉద్యాన పంటల ద్వారా 18.65 శాతం వృద్ధిరేటు సాధించడం జరిగిందని తెలిపారు. అయితే ఈ పంటల సాగు విషయంలో ప్రి హార్వెస్టింగ్ , హార్వెస్టింగ్, పోస్ట్ హార్వెస్టింగ్ లో ఉత్తమ విధానాలను అమల్లోకి తెచ్చే విధంగా ప్రణాళికలు చేపడుతున్నామని వివరించారు. హిందూపూర్ జోను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు చేపడుతున్నామని వివరించారు. సిబిఆర్ రిజర్వాయర్ మరియు గొల్లపల్లి రిజర్వాయర్ లో కొత్త చేపల విత్తన క్షేత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. లైవ్ స్టాక్ యూనిట్లను పెంచి, పశు గ్రాసాన్ని 350 హెక్టార్ల వరకు విస్తరించాలని, సీజనల్ వ్యాధులను నిరోధించడానికి సాంకేతికతను వినియోగిస్తూ పాలు, గుడ్లు ఉత్పత్తిని పెంచడానికి ప్రణాళిక రూపొందించామని వివరించారు. అదే విధంగా మత్స్య, ఉత్తమ , నాణ్యమైన చేప పిల్లలను సరఫరా చేసి, ప్రభుత్వ చేపల ఫారంలను బలోపేతంచేయడానికి, ఎప్పటికప్పుడు వ్యాధులను తనిఖీలు చేయడానికి ఆక్వా ల్యాబ్ ఏర్పాటుకు చర్యలుతీసుకుంటున్నట్లు తెలిపారు. దీనివలన జిల్లాలో 3 వేల మంది మత్స్యకారులకు లబ్దిజరుగుతుందని, జిల్లాలో మైనింగ్ మరియు క్వారీ ఇంగ్ ద్వారా జిల్లాకు అదనపు ఆదాయం చేకూర్చడం జరిగిందని వివరించారు. ప్రధానమైన15 రంగాలలో 15 శాతం వృద్ధి రెట్టు లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. 100 శాతం భూ సేకరణ పూర్తి చేసి రైల్వే వారికి భూమి అప్పగించడం






జరిగిందని తెలిపారు, ఈ ఏడాదిలో నవంబర్ మాసంలో జరగనున్న శ్రీ సత్య సాయి జయంతి ఉత్సవాలకు పటిష్టంగా నిర్వహించడానికి ప్రభుత్వం అనుమతితో చర్యలు చేపడతామని వివరించారు. ఎన్.హెచ్ 42 లోని ముదిగుబ్బ నుండి కదిరి సెక్షన్ వరకు రూ.427.26 కోట్ల అంచనా తో 21.10 కిలోమీటర్ల పొడవున నాలుగు లైన్ల రహదారి పనులు అభివృద్ధి చేయుచున్నామని పేర్కొన్నారు, కియా అనుబంధ సంస్థల ద్వారా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతూ ఉండదని తెలిపారు.

# పోసాని ఎక్కే గుమ్మం... దిగే గుమ్మం

**విజయవాడ :** పోసాని కృష్ణమురళికి బెయిల్ లభించింది. కానీ ఆ ఆనందం ఆయనకు ఎక్కువ రోజులు నిలవలేదు. ప్రతి సోమవారం తో పాటు గురువారం సిఐడి కార్యాలయానికి వచ్చి సంతకాలు చేయాల్సి ఉంది. సిఐడి కోర్టు బెయిల్ ఇచ్చినప్పుడే ఈ షరతు పెట్టింది. దీంతో పోసాని కృష్ణ మురళికి బెయిల్ అయితే లభించింది కానీ.. కేసుల నుంచి విముక్తి కలిగేలా కనిపించడం లేదన్న టాక్ వినిపిస్తోంది. గత నెల 26న ఆయన అరెస్ట్ అయ్యారు. కేసుల మీద కేసులు నమోదయ్యాయి. కస్టడీల మీద కస్టడీలు కొనసాగాయి. చివరకు 24 రోజుల అనంతరం ఆయన జైలు నుంచి విముక్తి పొందారు.వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారు పోసాని కృష్ణ మురళి. ఫోటో మార్ఫింగ్ చేసి సైతం ఆయన కామెంట్స్ చేశారన్నది ప్రధాన ఆరోపణ. తొలుత ప్రకాశం జిల్లా పోలీసులు గత నెల 26న హైదరాబాదులో కృష్ణ మురళిని అదుపులోకి తీసుకున్నారు. అది మొదలు ఆయనపై కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. ప్రకాశం, కర్నూలు, గుంటూరు జిల్లా జైలులకు తరలిస్తూ ఆయన కస్టడీ 24 రోజులు పాటు కొనసాగింది. కొద్ది రోజుల కిందట అన్ని కేసులలో ఆయనకు బెయిల్ లభించింది. కానీ ఇంతలో సిఐడి పీటి వారెంట్ ఇచ్చింది. దీంతో పోసానిని కర్నూలు నుంచి గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. అయితే న్యాయస్థానంలోనే తనకు ఆరోగ్యం బాగా లేదంటూ పోసాని కృష్ణ మురళి కన్నీటి పర్యాంతం అయ్యారు. అయినా సరే

## థియారిటికల్‌గా కాకుండా కలెక్టర్లు క్రియేటివ్‌గా ఆలోచించాలి




-మొదటిపేజీ తరువాయి

ఏ ఇజం లేదు...ఉన్నదంతా టూరిజమే అని నాడు చంద్రబాబు అనేవారు అంటూ ప్రస్తావించిన కూనంనేని. చంద్రబాబు నాడు ఇజంపై చెప్పిన మాటే నిజం అంటూ తెలంగాణ సభలో ఎమ్మెల్యే కూనంనేని అభిప్రాయపడ్డారు. ఈ విషయమై పత్రికలో వచ్చిన ఆ వార్తను కలెక్టర్ల సదస్సుల్లో టూరిజం అంశంపై సీఎం చంద్రబాబు ప్రస్తావిస్తూ ఏ ఇజం లేదు అని నేను నాడు అంటే కమ్యునిస్టులు నాపై విరుచుకుపడ్డారు...నాపై విమర్శలు చేశారు. ఇప్పుడు తెలంగాణలో శాసనసభ్యుడు మాట్లాడుతూ ఖర్చు లేని ఇజం టూరిజమే అంటూ స్టేట్మెంట్ ఇచ్చారు అని చంద్రబాబు గుర్తు చేశారు

## ఉచిత గ్యాస్ సిలిండర్ మార్చి 31 వరకే అవకాశం

-మొదటిపేజీ తరువాయి

నిలబెట్టుకుంటోందన్నారు. ఉచిత సిలిండర్ కావాల్సిన వారు సాధారణ పద్ధతిలో ముందుగా సొమ్ము చెల్లించవలసి ఉంటుందన్నారు.

**పట్టణ ప్రాంతాల్లో..**

పట్టణ ప్రాంతాల్లో బుక్ చేసిన 24 గంటల లోపు.. గ్రామీణ ప్రాంతాల్లో అయితే 48 గంటల లోపు గ్యాస్ డెలివరీ చేస్తారని మంత్రి నాదేండ్ల అన్నారు.ఆ తర్వాత సిలెండర్ డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన పూర్తి సొమ్మును లబ్దిదారుల ఖాతాల్లో తిరిగి జమ అవుతుందన్నారు. ఒక సంవత్సరంలో 3 గ్యాస్ సిలిండర్లు ఇలా ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. అయితే వీటిని ఒకేసారి కాకుండా నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకునే అవకాశం కూడా ఉందని మంత్రి చెప్పారు.

**ప్రతి ఏడాది**

ప్రతి ఏడాది ఏప్రిల్ - జూలై (01), ఆగష్టు %-%నవంబర్ (01), డిసెంబర్ %-%మార్చి (01) నెలల మధ్య ఉచిత గ్యాస్ సిలెండర్ బుక్ చేసుకోవచ్చునని, ఎటువంటి సమాచారం లోపం ఉన్న టోల్ ఫ్రీ నెం.1967కు ఫోన్ చేసి ఫిర్యాదులను నమోదు చేసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ విజ్ఞప్తి చేశారు.

**ఎలా పొందవచ్చంటే..**

రేషన్‌కార్డు ఉన్న గ్యాస్ వినియోగదారులంతా ఫ్రీ గ్యాస్? సిలిండర్ పొందేందుకు అర్హత ఉందో లేదో చెక్ చేయించుకోవాలి. గ్యాస్ కనెక్షన్‌కు ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ నెంబర్ లింక్ అయ్యాయో లేదో చూసుకోవాలి. బ్యాంకు అకౌంట్ యాక్టివ్‌లా లేకపోతే వెంటనే పునరుద్ధరించుకోవాలి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ స్కీమ్ ప్రారంభం నుంచి అధికార యంత్రాంగం మండలాల వారీగా లబ్ధిదారులను చాలా వరకు అప్రమత్తం చేయడంతో ఎక్కువ శాతం మంది ఇప్పటికే లబ్ధి పొందారు. ఫ్రీ గ్యాస్ సిలిండర్ తీసుకున్న వారికి నిర్ణీత వ్యవధిలో సొమ్ము వారి బ్యాంక్? అకౌంట్?లో జమ అవుతుంది. పలువురికి సాంకేతిక కారణాలతో డబ్బులు అకౌంట్?లో పడలేదని అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు తొలి ఫ్రీ గ్యాస్ సిలిండరు పొందని వారు ఉంటే వెంటనే బుక్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

## హామీ నెరవేరింది... సంతోషంగా ఉంది

-మొదటిపేజీ తరువాయి

హామీ ఇచ్చానని గుర్తు చేశారు. ఉప్పాడ-సామర్లకోట రహదారిలో రైల్వే క్రాసింగ్ కారణంగా ప్రజలు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పవన్ చెప్పారు. ఈ బ్రిడ్జ్ పూర్తయితే వాహన రాకపోకలు సులభతరం అవుతాయని... ప్రజల ప్రయాణ సమయం సులభతరం అవుతుందని అన్నారు. కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధి 'సేతు బంధన్' పథకంలో భాగంగా ఈ నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు. నిధులు మంజూరు చేసిన ప్రధాని మోదీ, కేంద్ర రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. వంతెన నిర్మాణం త్వరగా పూర్తికావాలని ఆశిస్తున్నానని తెలిపారు.

## స్వరూపానందకు వారం రోజులు గడువు

**విశాఖపట్టణం :** విశాఖ శ్రీ శారదా పీఠం వ్యవహారం ఎంతవరకు వచ్చింది? కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత స్వరూపానంద స్వామి కనిపించడం మానేశారా? స్వామి కబ్జాల వ్యవహారం బయటకు వస్తోందా? బయటకు రావడం కంటే సైలెంట్‌గా ఉండడమే బెటరని అంచనాకు వచ్చారా? మరి జీవీఎంసీ నోటీసులకు స్పందన లేకుంటే కూల్చివేతలు ఖాయమా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.వైసీపీ రూలింగ్‌లో రాజభోగం అనుభవించిన వారిలో శ్రీ శారదా పీఠం స్వరూపానంద స్వామి ఒకరు. భక్తుల మాట కాసేపు పక్కనబెడితే ఆయన ఆశీర్వాదం కోసం రాజకీయ నేతలు,

# పాస్టర్ ప్రవీణ్ హత్య.. ప్రమాదమా

**రాజమండ్రి :** పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. క్రైస్తవ మత ప్రచారకుడిగా, బోధకుడుగా ఆయన రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, దేశవ్యాప్తంగా సుపరిచితుడు. అలాంటి వ్యక్తి సడన్ గా చనిపోయారనే వార్త క్రైస్తవ సమాజం నమ్మలేకపోతోంది. అదే సమయంలో ఆయనది అనుమానాస్పద మృతిగా తేలడం ఇక్కడ సంచలనంగా మారింది.ప్రవీణ్ పగడాల విజయవాడనుంచి రాజమండ్రి వెళ్లి, రాజమండ్రి నుంచి రాజానగరం వెళ్లేటప్పుడు బుల్లెట్ పై వెళ్తూ రోడ్డుపక్కన చనిపోయి పడి ఉన్నారు. స్థానికులు కొందరు ఆవైపుగా వెళ్తూ ఆయన మృతదేహాన్ని చూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన డెడ్ బాడీ చూసినవారు ఇచ్చిన సమాచారం ప్రకారం ఆయన్ని ఎవరో చంపి పడివేసి ఉంటారని ఆరోపణలు వినపడుతున్నాయి. ఆయన మృతదేహంపై గాయాలున్నాయని, పెదాలపై కూడా గాయాలున్నాయని, రాడ్డుతో కొట్టినట్టు గాయాలు కనపడుతున్నాయని అంటున్నారు. ప్రవీణ్ పగడాల మృతదేహాన్ని రాజమండ్రి ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించగా అక్కడ క్రైస్తవ సోదరులు ధర్నా చేపట్టారు.ప్రవీణ్ పగడాల మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ ఆయన అభిమానులు, క్రైస్తవులు రాజమండ్రిలో ధర్నా చేపట్టారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మతోన్మాదులు ఆయన్ని చంపి ఉంటారని వారు అంటున్నారు. గంటలతరబడి రోడ్డుపై ఆందోళన చేస్తున్నా.. తమని ఎవరూ పట్టించుకోవట్లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు వెంటనే స్పందించాలని కోరారు. గతంలో ఆయన్ను చాలామంది బెదిరించేవారని, ఆయనపై దాడి చేస్తామని కూడా హెచ్చరించారని అంటున్నారు. ఇటీవల ప్రవీణ్ పగడాల కూడా తనపై దాడి జరిగే అవకాశం ఉందని అనుమానించారని, దానిపై ఆయనే ఒక వీడియో పోస్ట్ చేశారని చెబుతున్నారు. తనకు ప్రాణ భయం ఉందని ప్రవీణ్ పగడాల చెప్పినా కూడా పోలీసులు ఆయనకు రక్షణ కల్పించలేకపోయారని క్రైస్తవ మత ప్రచారకుడు, పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో సంచలనం రేపుతోంది. రాజమండ్రి దివాన్ చెరువు - కొంతమూరు జాతీయ రహదారిపై ప్రవీణ్ పగడాల మృతదేహాన్ని మంగళవారం స్థానికులు గుర్తించారు. పక్కనే బైక్ ఉండటంతో బైక్ ప్రమాదంలో ప్రవీణ్ పగడాల చనిపోయినట్లు తొలుత భావించారు. అయితే ప్రవీణ్ పగడాల శరీరంపై గాయాలు కనిపించాయంటూ.. ఆయన అనుచరులు ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు హైదరాబాద్‌కు చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల.. రాజమండ్రికి ఎందుకు వెళ్లారనేదీ తెలియడం లేదు. హైదరాబాద్ నుంచి విశాఖపట్నానికి బైక్ మీద వెళ్తున్నారంటూ కొన్ని వార్తలు వస్తున్నాయి.బైక్ మీద వెళ్తున్న సమయంలో వెనుక నుంచి ఢీకొట్టి, దాడి చేసి ఉంటారంటూ ప్రవీణ్



పగడాల సన్నిహితులు, అనుచరులు ఆరోపిస్తున్నారు. ప్రవీణ్ పగడాల ఒంటిపై గాయాలు ఉండటంతో సమగ్ర విచారణ జరపాలని స్నేహితులు, అనుచరులు, కొంతమంది పాస్టర్లు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు పోలీసులు కూడా పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణంపై దర్యాప్తు జరుపుతున్నారు. ఎయిర్‌పోర్టు నుంచి ఘటనాస్థలికి వరకూ మొత్తం సీసీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు. మరోవైపు పాస్టర్ ప్రవీణ్ మృతిపై పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. పాస్టర్ ప్రవీణ్ మరణంపై వస్తున్న అనుమానాలపై విచారణ చేయాలని టీడీపీ నేత, మహాసేన రాజేష్ సైతం డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

ప్రవీణ్ పగడాల క్రైస్తవ మత బోధకుడిగా రెండు తెలుగు రాష్ట్రాల్లో అనుచరుల్ని సంపాదించుకున్నారు. కడప జిల్లాతో ఆయనకు అనుబంధం ఉంది. ప్రస్తుతం ఆయన హైదరాబాద్ లో నివశిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో బోధనకోసం ఆయ అప్పుడప్పుడు వివిధ ప్రాంతాలకు వస్తుంటారు. ఈ క్రమంలో రాజమండ్రి వద్ద కార్యక్రమాలకు వచ్చిన ఆయన అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్టు తెలుస్తోంది.ప్రవీణ్ పగడాల మృతిపై పలువురు క్రైస్తవ మత ప్రచారకులుగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఒకప్పటి సినీ హీరో, ప్రస్తుతం మత ప్రచారకుడిగా ఉన్న రాజా కూడా ప్రవీణ్ పగడాల మృతిపై స్పందించారు. ఆయన ఒక వీడియో విడుదల చేశారు. ప్రవీణ్ మృతి బాధాకరం అని అన్నారు. ఆయన లేని లోటు తీరదని, భౌతికంగా మాత్రమే ఆయన క్రైస్తవ సమాజానికి దూరమయ్యారని చెప్పారు. ఆయన కుటుంబం కోసం ప్రార్థన చేయాలంటూ పిలుపునిచ్చారు.ప్రవీణ్ పగడాల మరణంపై పోలీసులు ఇంకా క్లారిటీ ఇవ్వలేదు. ఆయన డెడ్ బాడీని స్వాధీనం చేసుకుని పోస్ట్ మార్టమ్ కోసం తరలించారు. ఈ విషయంలో పోలీసుల నుంచి ప్రకటన విడుదలైతే దీనిపై మరింత క్లారిటీ వచ్చే అవకాశముంది. అప్పటి వరకు ప్రవీణ్ పగడాల మృతిని ప్రమాదంగా ధృవీకరించలేం, అదే సమయంలో అది హత్య అనేది కూడా నిర్ధారించలేని పరిస్థితి.

# 20ఏళ్లుగా రంజాన్ కు చీరలు పంపిణీ చేస్తున్నాను

- చీరల పంపిణీ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గౌస్
- లోటు బడ్జెట్ లో ఉన్నా ముస్లింల కోసం పథకాలు అమలు చేస్తున్నాం

**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 26:** సమాజంలో ముస్లింలు అన్ని వర్గాల కంటే పేదరికంలో మగ్గుతున్నారని.. వారికి ప్రభుత్వాలు మాత్రమే కాకుండా ఇంకా ఎక్కువ సాయం అందించాల్సిన అవసరం ఉందని గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బాలక్రిష్ణ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు గౌస్ మోద్దీన్ అన్నారు. రంజాన్ పండుగ నేపథ్యంలో ఆయన ఈ ఏడాది కూడా పేద ముస్లిం మహిళలకు చీరల పంపిణీ చేపట్టారు. గత 20ఏళ్లుగా పవిత్ర రంజాన్ సందర్భంగా ఇలా సేవా కార్యక్రమాలు నిర్వహించడం గౌస్ మోద్దీన్ కు ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా సాయినగర్ 3వ క్రాస్ లో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ముందుగా మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వారి సమక్షంలోనే మహిళలకు గౌస్ చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జకాత్ ద్వారా తాము సంపాదించిన దాంట్లో పేదలకు కొంత సాయం చేయాలని.. అందుకే ఈ కార్యక్రమాన్ని 20ఏళ్ల చేస్తున్నట్టు వివరించారు. 5వందల





మందికి చీరలు పంపిణీ చేసినట్టు తెలిపారు. ముస్లింలలో పేదలు చాలా మంది ఉన్నారని..మిగిలిన వర్గాల కంటే వారు వెనుకబడి ఉన్నారన్నారు. అందుకే రంజాన్ పండుగ రోజు ప్రతి మహిళ కొత్త దుస్తులు ధరించాలన్న ఉద్దేశ్యంతోనే చీరలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. వీరి సంక్షేమం కోసం 2014 నుంచి 19 వరకు తెలుగుదేశం పార్టీ అనేక పథకాలు తీసుకొచ్చి ఆదుకున్న విషయాన్ని గుర్తు చేశారు. కానీ జగన్ రెడ్డి మాత్రం గత ఐదేళ్లుగా మైనార్టీలను ఓటు బ్యాంక్ గా మాత్రమే చూశారన్నారు. మైనార్టీలు ఐదేళ్ల పాటు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక.. రాష్ట్రం ఆర్థికంగా లోటు బడ్జెట్ లో ఉన్నా..ముఖ్యమంత్రి చంద్రబాబు మైనార్టీలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇమాజ్, మౌజీన్లకు పెండింగ్ లో వేతనాలను 42కోట్ల వరకు విడుదల చేశారన్నారు. బడ్జెట్ లో కూడా రూ.5230కోట్ల వరకు కేటాయించారన్నారు. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు ఇవ్వడంతో పాటు రుణాలు కూడా మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. మరో నాలుగేళ్ల కాలంలో ఇంకా ఎక్కువగా మైనార్టీలకు సాయం అందుతుందన్నారు. మైనార్టీలకు ఇంత ప్రాధాన్యత ఇస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్, ఎమ్మెల్యే బాలక్రిష్ణలకు గౌస్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, తెలుగుదేశం పార్టీ నాయకులు డిష్ ప్రకాష్, బాబా ఫక్రుద్దీన్, రఫీ, గోపాల్, లక్ష్మీనారాయణ, మహేష్ నందమూరి అభిమానులు బుల్లె రామకృష్ణ, హరీష్ రెడ్డి, జాఫర్, సుధాకర్, బాబు, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులపై చైతన్య సదస్సులు

-వి.సి.ని కోరిన నల్లాని రాజేశ్వరి


**అంకుశం న్యూస్, అనంతపురము, మార్చి 26 :** రేపటి పౌరులైన నేటి బాలల సమగ్రాభివృద్ధి దేశ భవిష్యత్తుకు ఎంతో అవసరమని ప్రముఖ సామాజిక కార్యకర్త, భారత ప్రభుత్వ "రాజ్యమహిళా సమ్మాన్" అవార్డు గ్రహీత, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ చైర్ పర్సన్ నల్లాని రాజేశ్వరి అన్నారు. బాలల హక్కులు - చట్టాలపై విద్యార్థులకు చైతన్య సదస్సులు నిర్వహించాలని కోరారు. ఈ మేరకు బుధవారం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ ఇన్చార్జి ఉపకులపతి ప్రొఫెసర్ అనితను కలిసి విజ్ఞప్తి చేశారు. విసితో పాటు రెక్టార్ ప్రొఫెసర్ వెంకటనాయుడు, రిజిస్ట్రార్ డాక్టర్ రమేష్ బాబు, పరీక్షల విభాగం సంచాలకులు, సోషియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ జి.వి. రమణ లతో కలిసి చర్చించారు. బాలల హక్కుల రక్షణకు సంబంధించి భారతదేశంలో కొన్ని ముఖ్యమైన చట్టాలు ఉన్నాయన్నారు. జువెనైల్ జస్టిస్ (సంరక్షణ మరియు రక్షణ) చట్టం (2000, 2015లో సవరించారు), బాల్య వివాహ నిషేధ చట్టం (2006), లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (2012), బాల కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టం (1986) ఉన్నాయన్నారు. ముఖ్యంగా జువెనైల్ జస్టిస్ (సంరక్షణ మరియు రక్షణ) చట్టం (2000, 2015లో సవరించారు) గురించి వివరించారు. ఈ చట్టం బాలల సంక్షేమం, రక్షణ, పునరుద్ధరణకు సంబంధించిన అంశాలను కలిగి ఉందన్నారు. బాల్య వివాహ నిషేధ చట్టం (2006) ఎంతో కీలకమైందన్నారు. ఈ చట్టం బాల్య వివాహాలను నిషేధించి, వాటిని పూర్తిగా నివారించేందుకు తగిన చర్యలు తీసుకుందన్నారు. లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (2012) బ్రహ్మాస్త్రం వంటిదన్నారు. లైంగిక నేరాల నుండి పిల్లలను రక్షించడానికీ, బాధితులకు సహాయం అందించడానికీ, నేరస్థులకు శిక్ష విధించడానికీ రూపొందించారని చెప్పారు. బాల కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టం (1986) బాలల శ్రమను నిషేధించి, బాల కార్మికులకు రక్షణ కల్పించిందన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం, పిల్లలకు సమానత్వం, వివక్షతకు వ్యతిరేకంగా రక్షణ, వ్యక్తిగత స్వేచ్ఛ, చట్టబద్ధమైన ప్రక్రియ హక్కులు ఉన్నాయన్నారు. 6 నుండి 14 సంవత్సరాల వయస్సు గల ప్రతి బిడ్డకు విద్య ప్రాథమిక హక్కుగా ఉందన్నారు. జాతీయ, రాష్ట్రస్థాయిలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్లు పిల్లల హక్కుల రక్షణ కోసం పనిచేస్తున్నాయన్నారు. ఐక్యరాజ్యసమితి బాలల హక్కులపై కన్వెన్షన్ ప్రకారం, 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ప్రతి ఒక్కరినీ చిన్నపిల్లలుగా పరిగణిస్తారనీ నల్లాని రాజేశ్వరి వివరించారు. నల్లాని విజ్ఞప్తికి విసి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సిఈఓ గుత్తా హరిసర్వోత్తమ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## పరిశ్రమలలో భాగస్వామ్యం కల్పించి పారిశ్రామిక వేత్తలుగా మార్చండి.

పారిశ్రామిక వాడలలో 50%శాతం బలహీన వర్గాలకు కేటాయించాలి.

డా. పోతుల నాగరాజు డిమాండ్.



**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 26:** బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమము పైన చిత్త శుద్ధి ఉంటే బలహీన వర్గాల బిడ్డ లకు నాణ్యమైన ఉచిత విద్యను, మెరుగైన వైద్యంను, చదువుకున్న యువతకు ఉపాధి, ఉద్యోగాలు, ఉద్యోగ నైపుణ్యం కోసం ఉచిత శిక్షణ. ఉపాధి కోసం ఏర్పాటు చేసుకొనే చిన్న, మధ్య పరిశ్రమలకు బ్యాంకుల నుంచి ఎలాంటి గ్యారెంటీ లేని రుణాలు ఇప్పించండి. పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలని రిజర్వేషన్ పరిరక్షణ సమితి అధ్యక్షులు పోతుల నాగరాజు డిమాండ్ చేశారుపారిశ్రామిక వాడలలో బలహీన వర్గాలకు 50%శాతం భూములను కేటాయించి పరిశ్రమలు నేలకొల్పా డానికి BC లకు అవకాశం ఇవ్వండి. రాజకీయ లలో బలహీన వర్గాలను భాగస్వామ్యం చేయడానికి 45%శాతం చట్టసభలలో రిజర్వేషన్ కోసం కేంద్ర ప్రభుత్వం తో GO ను విడుదల చేయించి ప్రయత్నం చేయండి. అని పోతుల నాగరాజు అన్నారు. అంతే కానీ కొన్ని వేల సంవత్సరాలనుండి కుల వృత్తి నే దైవం గా భావించి ఆత్మగౌరవం తో జీవిస్తూ జీవనం గడుపుతున్న బలహీన వర్గాలను అవమాన పరిచే విధంగా పనిముట్లను ప్రభుత్వం పంపీని చెయడం మంచిది కాదు. ఇది ఒక వ్యాపారం అవుతుంది. అందుకే ఆ నిర్ణయం పట్ల ప్రభుత్వం పునరాలోచన చేయాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు డిమాండ్ చేశారు.

## టీటీడీకి రూ.1.01 కోట్లు విరాళం



**అంకుశం న్యూస్ తిరుమల మార్చి 26:** రాజమహేంద్రవరానికి చెందిన తిరుమల విద్యా సంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు, శ్రీమతి నున్న సరోజినిదేవి దంపతులు శ్రీవేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు బుధవారం రూ.1,01,11,111/- విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు. ఈ సందర్భంగా దాతలను చైర్మన్, అదనపు ఈవో అభినందించారు.

## వాతావరణ,నీటి,వాయు కాలుష్యంలపై అధ్యయనం చేయాలి-ఎమ్మెల్యే నల్లమిల్లి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 26:** బిక్కవోలు మండలం బలభద్రపురంలో నేషనల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ బృంద సభ్యులు పద్మ రావు,చీఫ్ సైంటిస్ట్ అండ్ హెడ్, ఎన్ యి యి ఆర్ఐ ఎన్విరాన్మెంటల్ ఆడిట్ & పాలసీ ఇంప్లీమెంటేషన్ డివిజన్, సిఎస్ఐఆర్- నేషనల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, నాగపూర్, డాక్టర్. షేక్ బాషా సైంటిస్ట్ & హెడ్, సిఎస్ఐఆర్ - నేషనల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇండియా హైదరాబాద్ జోనల్ సెంటర్ మరియు నేషనల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ బృంద సభ్యులతో సమావేశమైన అనంతరం అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. బలభద్రపురం గ్రామంలోనే కాకుండా రంగంపేట మండలంలోని బాలవరం, జి.దొంతమూరు, సింగంపల్లి, నల్లమిల్లి గ్రామాలలో వాతావరణ కాలుష్యం, నీటి కాలుష్యం కానీ,వాయు కాలుష్యం కానీ ఉన్న పరిస్థితులపై అధ్యయనం చేయాలి. అదే విధంగా బలభద్రపురం గ్రామంలో నిర్మాణమై ఉన్నయో ఆ పరిశ్రమల పై పూర్తిగా అధ్యయనం చేసి,వాళ్ళు కాలుష్య నియంత్రణకు సంబంధించి నిబంధనలు పాటిస్తున్నారా? లేదా? అనేది సంపూర్ణంగా దర్యాప్తు చేయాలి. నివేదిక వచ్చిన తరువాత ప్రజలతో మమేకమై,వీటిపై ప్రజలకు సంపూర్ణ అవగాహనా కల్పించాలని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.

## కష్ట సమయాల్లో సీఎంఆర్ఎఫ్ పేదల్ని ఆదుకుంటోంది

అడిగిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు సాయం చేస్తున్నారు

ఎమ్మెల్యే పరిటాల సునీతలి

16మందికి 22.66లక్షల రూపాయల సాయం



**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 26:** ఆరోగ్య శ్రీ వర్తించక.. ప్రైవేటు ఆసుపత్రుల్లో లక్షల రూపాయలు ఖర్చు చేసి ఇబ్బందుల్లో ఉన్న వారిని సీఎంఆర్ఎఫ్ ఆదుకుంటోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని పలువురికి రామగిరి మండలం వెంకటాపురంలోని తన క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఇందులో కనగానపల్లి మండలంలో 8మందికి 11లక్షల 63వేలు, చెన్నేకొత్తపల్లి మండలంలో ఒకరికి 15 వేలు, రామగిరి మండలంలో 7మందికి 10లక్షల 88వేల రూపాయలు చొప్పున 16మందికి 22లక్షల 66వేల రూపాయల చెక్కులు అందజేశారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే సునీతకు ప్రత్యేకంగా ధన్యావాదాలు తెలియజేశారు. సీఎంఆర్ఎఫ్ విషయంలో రాప్తాడు నియోజకవర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద ఎత్తున సాయం చేస్తున్నారన్నారు. పేదలకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరయ్యేలా చేస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని వారి కోసం సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. అయితే దరఖాస్తు చేసుకునే వారు నిబంధనల ప్రకారం ఉండాలని సూచించారు. ఇప్పటికే వైద్యం కోసం ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తోందని.. పేదల ఆరోగ్యం విషయంలో సీఎం చంద్రబాబు డబ్బు చూడటం లేదని ఎమ్మెల్యే సునీత అన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఇబ్బంది ఉన్నా.. సీఎంఆర్ఎఫ్ కింద దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు....

# వైయస్ జగన్ ను కలిసిన మాజీ మంత్రి శైలజనాథ్



**అంకుశం న్యూస్ విజయవాడ మార్చి 26:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మాజీ మంత్రివర్యులు సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు డాక్టర్ శైలజనాథ్ కలిశారు ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైసీపీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలను వైఎస్ జగన్ శైలజనాథ్ కి పలు సూచనలు చేశారు పార్టీలో అందర్నీ కలుపుకొని ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని వైఎస్ జగన్ పార్టీ నాయకులకు సూచించారు విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మాజీ మంత్రి శైల్జానాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు ఆయనతోపాటు వైఎస్ఆర్సిపి నాయకులు. శివశంకర్ నాయక్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా కార్యదర్శి మరియు అనంతపురం జిల్లాకు అనంతపురం మేయర్ వసీం మాజీ వర్ఫ్ బోర్డ్ చైర్మన్ రిజ్వాన్ మరియు పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు అనంతరం వారు జగన్మోహన్ రెడ్డి గారికి జిల్లాలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సంబంధించి పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు వారితో మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని మరొకసారి అధికారం లోకి తీసుకురావాలని తెలుగుదేశం పార్టీ అపద్ధపు హామీలను ఎండగట్టాలని వారు సూచించారు

## ధర్మవరం 28వ వార్డు లో నీటి సమస్య తీర్చిన మంత్రి సత్యకుమార్ యాదవ్. ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.



**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 26 :** ధర్మవరం పట్టణం, 28వ వార్డు L4 కాలనీలో రెండు నెలలుగా నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రజల కోసం బుధవారం నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు బోరు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీశ్ బాబు మాట్లాడుతూ, ప్రజలకు తాగునీటి కొరత ఉండకూడదని, వర్షాభావ పరిస్థితుల కారణంగా ఇక్కడ నీటి సమస్య తీవ్రంగా మారింది. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలనే లక్ష్యంతో మంత్రిగారి ఆదేశాల మేరకు తక్షణ చర్యలు చేపడుతూ 28వ వార్డు %వా%4 కాలనీ ప్రాంత ప్రజలకు తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఈ బోరు ఏర్పాటు చేయబడిందని హరీశ్ బాబు తెలిపారు. ఇది మొదటి అడుగు మాత్రమే, భవిష్యత్తులో దీర్ఘకాలిక పరిష్కారానికి మరిన్ని ప్రణాళికలు రూపొందించేందుకు కృషి చేస్తున్నాం, అని అన్నారు. ప్రాంత ప్రజలు వారి నీటి సమస్యను పరిష్కరించి బోర్ వేసి నీటి సదుపాయం కల్పిస్తున్న, ఆరోగ్య శాఖ మంత్రి కుమార్ యాదవ్ గారికి మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో మరిన్ని ప్రాంతాలలో నీటి సమస్యను పూర్తిగా నివారించేందుకు కృషి చేస్తామని హరీశ్ బాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాజ్ ప్రకాష్, చిలకల సుధాకర్, వన్ను శ్రీరాములు, బీజేపీ పూలకుంట మహేష్, రిపన శ్రీరాములు, పవన్ కుమార్ రెడ్డి, రవీంద్రారెడ్డి, నాగమణి, సరస్వతి, నరసింహులు, ఆదిరెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేగుళ్ళ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 26:** మండపేట మున్సిపల్ కార్యాలయంలో లోని తన ఛాంబర్ లో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే వేగుళ్ళ పలువురు నుండి వినతులు స్వీకరించారు. తక్షణం సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతీ బుధవారం ఈ కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, వారి సమస్యలను సులభంగా పరిష్కరించే విధంగా కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. వచ్చిన ప్రతీ సమస్యను ఆన్ లైన్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళటం జరుగుతుందన్నారు. దీనివలన సమస్య త్వరగా పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు, ఎం.పి.డి.ఒ సత్యనారాయణ, ఎలక్ట్రికల్ ఎ.డి శ్రీధర్, ఎ.ఇ. ముని, వివిధ కార్యాలయాల అధికారులు, సిబ్బంది, తదితర్లు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**

**పార్టీ కార్యాలయంలో 11మందికి 13 లక్షల 66 వేల రూపాయల చెక్కుల పంపిణీ**

**అంకుశం న్యూస్ పుట్టపర్తి మార్చి 26:** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం.. ఈ 9నెలల్లో ప్రజా సంక్షేమం దిశగా అడుగులు వేస్తున్నామని నియోజకవర్గంలో ఆరు మండలాల్లో ఉన్న పలువురికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. పుట్టపర్తి లోని క్యాంపు కార్యాలయంలో మొత్తం 13 మందికి 11లక్షల 66 వేల రూపాయలు చెక్కులు అందజేశారు. చెక్కులు అందుకున్నలబ్ధిదారులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం ఆ మాటను నిలబెట్టుకునే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. పేదలు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందులు పడకూడదని సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరయ్యేలా చూస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి పేదల అభివృద్ధి కోసం పెద్దపీట వేస్తున్నారని. పార్శల్టి లేకుండా సీఎం రిలీఫ్ ఫండ్ అమలయ్యేలా చూస్తున్నారని, అయితే బిల్లులు పెట్టుకునే లబ్ధిదారులు అన్ని నిబంధనలు పాటించాలన్నారు. ఇందులో బిల్లులు సరిగా లేకున్నా.. మెడిసిన్స్ కు సంబంధించి సీఎంఆర్ఎఫ్ డబ్బు రాదన్నారు. అన్ని అంశాలు పరిశీలించుకుని.. పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తాము అడిగిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంత పెద్ద మొత్తంలో సాయం చేస్తున్నందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తెలియజేశారు...

## కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న డిలిమిటేషన్ ను ఆపాలి

**డిలిమిటేషన్ చేపట్టడం వల్ల నష్టపోతున్న దక్షణాది రాష్ట్రాలు**


**పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు పోరాటాలు నిర్వహించాలి**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్**




**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 26 :**అనంతపురం నగరంలో నీలం రాజశేఖర్ రెడ్డి భవనం నందు సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపడుతున్న డిలిమిటేషన్ కార్యక్రమాన్ని తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. డిలిమిటేషన్ జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ సీట్లు దక్షిణాది రాష్ట్రాలలో 29 పెరుగుతాయి ఉత్తరాది రాష్ట్రాలలో 129 సీట్లు పెరగడం జరుగుతుంది దీనివల్ల దక్షణాది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు సంఖ్య తగ్గిపోతుందని పేర్కొన్నారు. డిలిమిటేషన్ కార్యక్రమాన్ని 25 ఏళ్ల పాటు వాయిదా వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ చేస్తే పార్లమెంట్లో చట్టాల రూపకల్పనలో దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గుతుంది.మన ఆమోదం లేకుండానే చట్టాల రూపొందితే మన ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని మండిపడ్డారు.సామాజిక న్యాయం దెబ్బతింటుందని ఉద్ఘటించారు.జనాభా ఆధారంగా పునర్విభజన చేస్తే దేశ సమైక్య ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పని తెలిపారు. డిలిమిటేషన్ను దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న రాజకీయ దాడని తెలిపారు. ఆదిపత్యాన్ని అంగీకరించడమా? తిరుగుబాటు చేయడమా? ప్రగతిశీల రాష్ట్రాలకు ఇప్పుడు ఈ రెండు అవకాశాలున్నాయి మేము తిరుగుబాటును ఎంచుకున్నాం అని ఉద్ఘటించారు.దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న దక్షణాది రాష్ట్రాలపై కక్ష ఎందుకని నరేంద్ర మోడీని ప్రశ్నించారు. డిలిమిటేషన్ ప్రక్రియ పై అన్ని పార్టీలతో సమగ్రంగా చర్చించి తుది నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పునర్విభజన దక్షిణాది రాష్ట్రాలకు గొడ్డలి పెట్టు వంటిదేనని జగదీష్ తేల్చి చెప్పారు.జనాభా తగ్గించినందుకు ఇస్తున్న బహుమానం ఇదేనా అని మండిపడ్డారు.పునరు విభజనపై ముందుకెళ్లే ముందు కేంద్రం దక్షిణాది రాష్ట్రాలతో అర్థవంతమైన చర్చలు జరపాలన్నారు. రాజ్యాంగ సూత్రాలు ప్రజాస్వామ్య సాంప్రదాయాలను పక్కనపెట్టి కేంద్రం రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాడుతుందని ఆరోపించారు ప్రస్తుత జనాభా లెక్కల ఆధారంగా డీ లిమిటేషన్ చేపడితే లోక్సభ సీట్లు ఉత్తరాది రాష్ట్రాలలో పెరిగి దక్షిణాది రాష్ట్రాలలో తగ్గుతాయి తద్వారా బిజెపి లాభపడుతుందని స్వీయ రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకోవడానికి అధికారాన్ని చేసుకోవాలనేదే బిజెపి ఆలోచనని మండిపడ్డారు. ఈ డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలలో విచ్ఛిన్నకర ఉద్యమం వచ్చే అవకాశం ఉందని తెలిపారు భవిష్యత్తులో ఉత్తరాది రాష్ట్రాలకు ఒక దేశం ఉండే విధంగా ఉద్యమాలు వచ్చే అవకాశం ఉందని భారత దేశంలో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే విధంగా కాకుండా ఐక్యతతో ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వం చూడాలని దానికోసం డిలిమిటేషన్ 25 ఏళ్ల పాటు ఆపాలని,ఆపకపోతే దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నిరుపేద కుటుంబానికి ఇళ్ల స్థలాలు కేటాయించే వరకు సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ సహాయ కార్యదర్శులు నారాయణస్వామి మల్లికార్జున కార్యదర్శి వర్గ సభ్యులు సంజీవప్ప శ్రీరాములు రామకృష్ణ గోపాల్, కేశవరెడ్డి కార్యవర్గ సభ్యులు గోవిందు లింగమయ్య కత్తినారాయణస్వామి రమణ రాజేష్ నాగార్జున వీరభద్ర స్వామి రంగయ్య కుళ్లాయిస్వామి చిరంజీవి పెద్దయ్య వైఎల్ రామాంజనేయులు చిన్నప్ప యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తాళ్లపాక అన్నమయ్య
# 522వ వర్ధంతి మహోత్సవాలు ప్రారంభం





**- అన్నమాచార్య కళామందిరంలో ఆకట్టుకున్న సంకీర్తనల గోష్ఠిగానం**

**అంకుశం న్యూస్ తిరుపతి మార్చి 26:** శ్రీమాన్ తాళ్లపాక అన్నమాచార్యుల 522వ వర్ధంతి మహోత్సవాలు టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో అన్నమాచార్య కళామందిరంలో బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ఆలపించిన సప్తగిరి సంకీర్తనల గోష్ఠిగానం ఆకట్టుకుంది. ఉదయం 9 గంటలకు అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు, స్థానిక కళాకారులు కలిసి దినము ద్వాదశి, సప్తగిరి సంకీర్తనలను రాగయుక్తంగా ఆలపించారు. ఇందులో ”బ్రహ్మకడిగిన పాదము....., శరణంటూ..., హరి అవతారమితడు అన్నమయ్య.., శరణు శరణు...” కీర్తనలను కళాకారులు ఆలపించారు. అనంతరం హారతి, మహానివేదన చేపట్టారు.

ఉదయం 10.30 గంటలకు అన్నమయ్య వంశీయులు చెన్నైకి చెందిన డా. తాళ్లపాక మీనలోచని బృందం అన్నమయ్య సంకీర్తనలను సుమధురంగా ఆలపించారు. తరువాత ఉదయం 11.30 గంటలకు తిరుపతికి చెందిన శ్రీమతి జయంతి సావిత్రి బృందం “ అన్నమయ్య జీవిత చరిత్ర “ పై హరికథ గానం చేశారు. సాయంత్రం 6 నుండి రాత్రి 7 గంటల వరకు తిరుపతికి చెందిన కుమారి అనూష, కుమారి ఆర్తి బృందం సంగీత సభ, రాత్రి 7 నుండి 8.30 గంటలకు వరకు ఎస్వీ సంగీత నృత్య కళాశాల అధ్యాపకులు శ్రీ వేంకటేశ్వర్లు భాగవతార్ బృందం హరికథ గానం నిర్వహించనున్నారు.

**తాళ్ళపాక ధ్యానమందిరం......**

తాళ్ళపాక ధ్యానమందిరం వద్ద బుధవారం ఉదయం 8 నుండి 11 గంటల వరకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు సప్తగిరి సంకీర్తనా గోష్ఠిగానం నిర్వహించారు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు తిరుపతికి చెందిన శ్రీ ఉదయ్ భాస్కర్, శ్రీమతి లావణ్య బృందం సంగీత సభ, రాత్రి 8 నుండి 9.30 గంటల వరకు తిరుపతికి చెందిన శ్రీ రమేష్ బాబు బృందం హరికథ గానం చేయనున్నారు.

**అన్నమయ్య 108 అడుగుల విగ్రహం వద్ద......**

రాజంపేట-కడప హైవేలో ఉన్న 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద బుదవారం సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు శ్రీ సరస్వతీ ప్రసాద్, శ్రీమతి భార్గవి బృందం అన్నమయ్య కీర్తనలను ఆలపించనున్నారు. రాత్రి 8 నుండి 9.30 గంటల వరకు తిరుపతికి చెందిన వెంకట కృష్ణయ్య బృందం హరికథ కార్యక్రమాలు జరుగనున్నాయి.

ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు రాజగోపాలరావు, అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరిస్తాం

**ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**పార్టీ కార్యకర్తలు, ప్రజల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే సునీత**





**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 26:** రాప్తాడు నియోజకవర్గం లోఏ గ్రామంలో చూసినా భూ సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయని... అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేస్తే కాస్తైనా వీటికి పరిష్కారం లభిస్తుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అభిప్రాయపడ్డారు. శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం వెంకటాపురంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఉదయం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అలాగే కార్యకర్తలు తీసుకొచ్చిన సమస్యలు కూడా విన్నారు. ఆ తర్వాత టిడిపి ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. వారు చెప్పిన అన్ని అంశాలను ఓపికగా విన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో ప్రతి శనివారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించే వారమని.. దానిని బుధవారంకు మార్చినట్లు తెలిపారు. వారంలోగా ప్రజలు తీసుకొచ్చిన సమస్యలను పరిష్కారించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఎక్కడ ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించినా.. భూ సమస్యలే ఎక్కువగా వస్తున్నాయన్నారు. ఇప్పటికే వీటిని మంత్రి సత్య ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అన్నదమ్ములు, పాస్ బుక్కులు, సరిహద్దు వివాదాలు వంటివి ఎక్కువగా ఉన్నాయని వీటిని గ్రామాల్లో పెద్దల సమక్షంలో పరిష్కరించుకుంటే మంచిదని సూచించారు. అసైన్మెంట్ కమిటీల ద్వారా దీనికి కొంత పరిష్కారం లభిస్తుందని... మంత్రి కూడా వెంటనే కమిటీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. భూమి తక్కువగా ఉండి.. పాస్ బుక్కులు ఎక్కువగా ఉన్న సమస్యలు కూడా ఉన్నాయని.. ఇలాంటి చోట రెవెన్యూ అధికారులు రిసర్వేలు చేసి తగిన పరిష్కారం చూపాలన్నారు. గత ప్రభుత్వంలో కక్ష కట్టి రేషన్ కార్డులు తొలగించిందని.. వీటిని త్వరలోనే మంజూరు చేస్తామని చెప్పారు. పింఛన్ల విషయంలో కూడా గత ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించిందన్నారు. కొంతమంది అన్ని అవయవాలు సక్రమంగా ఉన్నప్పటికీ.. 15వేల రూపాయలు పింఛన్లు తీసుకున్నారని.. దీనిపై సర్వే కూడా పూర్తయిందన్నారు. కచ్చితంగా ఇలాంటి వాటిని తొలగిస్తామన్నారు. ఇక ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలతో పాటు ఇళ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. మరోవైపు పార్టీ కార్యకర్తలు గ్రామస్థాయిలో ప్రజలకు దగ్గరగా ఉంటూ పని చేయాలని సూచించారు. ఇటీవల పార్టీ అధిష్టానం తీసుకొచ్చిన కుటుంబ సాధికార సారధి కార్యక్రమాన్ని ఈనెల ఆఖరు లోగా పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైందన్నారు. జాతీయ అధ్యక్షుడు నుంచి బూత్ ఇన్ ఛార్జ్, బూత్ కమిటీ సభ్యుల వరకు అందరూ ఇందులో నమోదు కావాల్సి ఉందన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న తర్వాత ఏ పదవి కావాలన్నా, నామినేటెడ్ పోస్ట్ కావాలన్నా.. కెఎస్ఎస్ లో ఉండాల్సిందేనన్నారు. పార్టీ ఏ పిలుపునిచ్చినా 120 మంది ఓటర్లతో కూడిన కేఎస్ఎస్ ని కలవాలని అన్నారు. కేఎస్ఎస్ కార్యక్రమం తర్వాత పార్టీలో అన్ని కమిటీలను నియమిస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు....

## వెంకన్న స్వామి తీర్ధ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 26:** పెదపూడి మండలం రామేశ్వరంలో వెంకన్న స్వామి తీర్ధ మహోత్సవం సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్న అనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గానికి, మండలానికి, గ్రామానికి సంబంధించిన కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ సంబరాలు

**తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులను సత్కరించడం ద్వారా నూతన ఉత్సాహాన్నిస్తుంది**





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 26:** అనపర్తి శ్రీ చైతన్య స్కూల్లో గ్రాడ్యుయేషన్ సంబరాలు అద్భుతంగా జరిగాయి . ప్రీ ప్రైమరీ నుండి ప్రైమరీకి అనగా యుకేజి నుండి ఫస్ట్ క్లాస్ కి వెళు న్న విద్యార్థులకు ప్రైమరీ నుండి హై స్కూల్ కి అనగా 5క్లాస్ నుండి 6క్లాస్ కు వెళ్తున్న విద్యార్థులకు తల్లిదండ్రులు, పెద్దలు, సీనియర్ విద్యార్థులు సమక్షంలో అద్భుతంగా గ్రాడ్యుయేషన్ సంబరాలు నిర్వహించారు. విద్యార్థులకు ఫస్ట్ క్లాస్ లో ఉన్న లెసన్స్ మరియు సిక్త్ క్లాస్ లో లెసన్స్ ఎలా ఉంటాయి అనేది అద్భుతంగా వివరించి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టా ,సర్టిఫికెట్ మరియు గోల్డ్ మెడల్ ఇచ్చి వారిని వారి తల్లిదండ్రుల సమక్షంలో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ మేడం అరుణ, ప్రైమరీ ఇన్చార్జ్ విష్ణుప్రియ మేడం, హై స్కూల్ డీన్ రాజు , ప్రిన్సిపాల్ వి.ఎన్ .రత్నాజీ , మరికొందరు టీచర్స్ పాల్గొన్నారు.